# అన్నిటికీ పడకేట విడాకులు

తనభర్త ఇంకొక అమ్మాయితో సంబంధాలు పెట్టుకుని, ఆపిల్లను పెళ్ళిచేసుకోవటం కోసం, తనకు విడాకులిమ్మంటే — ముగ్గురు పిల్లలతల్లి — వెనక ఏ దక్షతాలేనిది — ఏంచేయ్యాలి?

ఆకస్మాత్తుగా ఆమె భర్త ఇలా అడినప్పుడు రాజ్యలక్ష్మి నమ్మలేకపోయింది. ఆయన వేళాకోళంగా అంటున్నాడా? లేక తాను కల గంటున్నానా? అనుకొంది తన చెవుల్ని తానే నమ్మలేకపోయింది.

హరిబాబుకీ తనకి పిల్లలగురించే ఎప్పుడైనా ఏదైనా అభిప్రాయ భేదాలొచ్చేవి. వాళ్ళని క్రమశిక్షణలో పెట్ట వలసిన బాధ్యత తండ్రిగా ఆయనకు లేదా! ఆయన ఎన్నడూ అవిషయం పట్టించుకోలేదు,

---

" నీకేమీ సిగ్గులేదా? నేను నిన్ను ప్రేమించటం లేదని తెలిసి, నేనింకొక ఆమెతో ఉంటున్నానని తెలిసి కూడా ఇంకానన్ను పట్టుకు ఎందుకు వేళ్ళాడతావ్? "

పోనీ ఆవిడ ఆ బాధ్యతను తానే తీసుకుని, అవసరమైన సందర్భాల్లో ఏమాత్రం పిల్లల్ని మందలించినా భయమని కలుగజేసుకునేవాడు. తల్లి మందలిస్తే తండ్రి వెనకేసుకొస్తే ఆ పిల్లలు బాగుపడతారా? వాళ్ళ దృష్టిలో తల్లి శత్రువై పోయింది తండ్రి గొప్ప హీరోగా రక్షకుడుగా కనిపించసాగాడు. ఆ అండచూసుకుని ఆ పిల్లలు వాళ్ళ యిష్టంవచ్చినట్లు చెలరేగటం ప్రారంభించారు. తల్లి మాటంటేనే వాళ్ళకి నిర్లక్ష్యం తండ్రి ఏంచేసినా వాళ్ళకి సమ్మతంగానే ఉండేది. చాలా కాలం కాపురంచేసి పిల్లలుగన్న దంపతుల్లో ఏదోరకం సమస్య ఉండకుండా ఉండదు.

అలాంటిదే ఇదొక సమస్య. కాని, యిందులో తండ్రి స్వార్థంకొంతఉంది. తన భార్యకు తెలియకుండా హరిబాబు మరో స్త్రీతో సంబంధం పెట్టుకున్నాడు. ఈ చర్యను తన పిల్లలు కనిపెట్టి, అతన్ని అసహ్యించుకోకుండా, ముందుగా తల్లి నుంచి వాళ్ళని దూరం చేయటంకోసమే అతగాడు ఈ ఎత్తు ఎత్తాడు. వాళ్ళదృష్టిలో తల్లి మంచిదికాదనిపించినప్పుడు తండ్రిచేసే ఏ వ్యభిచారాన్నైనా వాళ్ళు సమర్థిస్తారుకదా!

తన భార్యకి విడాకులివ్వటంకోసం తన పిల్లల్ని తన భార్య సరిగా చూడటంలేదన్న సాకును సృష్టించటానికే హరిబాబు ప్రయత్నించాడు మానవమనస్తత్వంలోని ఈ రకం రహస్యం రాజ్యలక్ష్మివంటి సామాన్య స్త్రీలకు అర్థం కావటం కష్టం

"ఇంతకంటే ఏంచేయమంటావ్? నా పిల్లలు నీ బాధ పడలేక వికావికాలవుతోంటే చూచి సహించలేనని నీకు లక్షసార్లు చెప్పాను. నన్ను ఏడిపించటంకోసమే నువ్వు నా పిల్లల్ని పట్టుకుని చిత్రహింస పెడుతున్నావని నాకు తెలుసు! ఇంక భరించలేను. నువ్వు పెట్టే బాధల్ని నా కళ్ళారా చూస్తూ జీవితమంతా నీతో గడపటం నాకు సాధ్యంకాదు!" అంటాడు హరిబాబు.

హరిబాబు వాళ్ళ అమ్మకు లేకలేక పుట్టాడు. ఎంతో గారాబంగా పువ్వుల్లో

---

తన భర్త ఇంకొక స్త్రీని పెళ్ళాడటంకోసం తనను విడాకులు ఇమ్మంటున్నాడని– తెలిసీ ముగ్గురు పిల్లలతల్లి – వెనుక ఏ దక్షతా లేనిది– ఏంచేయాలి?

పెట్టి పెంచింది అతని తల్లి. అతనిమాటనే వేదవాక్యంగా పాటించారు అతని తలి దండ్రులు. నేలమీద నడిస్తే అతని పాదాలు ఎక్కడ కందిపోతాయో అని భావించారు. ఇప్పటికీ అతని తల్లి కోడలిమీద ధాంధూములు చేస్తూనే వుంటుంది. తన కొడుకు రక్తమాంసాలను ఆవిడ అహర్నిశలూ హరించేస్తోందని ఆందోళనఆమెకి. భార్యాభర్తల దాంపత్యమంటే ఆమె దృష్టిలో భార్య భర్త రక్తమాంసాలని హరించి వెయ్యటమనీ, భార్యాభర్తల అన్యోన్యమంటే ఆమె దృష్టిలో స్వార్థపరురాలైన ఆడది ఎరచూపి భర్తను కొంగునుకట్టుకు తిరగటమనీ అర్థం. సాధ్యమైనంతవరకూ వాళ్ళిద్దరూ హత్తుకోకుండా పెళ్ళయిన కొత్తరోజుల్లో ఆ అత్తగారు సర్వయత్నాలనీ చిత్తగించింది।

అలాంటిచోట పెరిగిన హరిబాబుకి బిడ్డల శిక్షణ అంటే ఎలా తెలుస్తుంది? పిల్లల్ని కాపాడటం, అదుపాజ్ఞల్లో ఉంచటం వాళ్ళ భవిష్యత్తుకు చాలా ముఖ్యమన్న జ్ఞానమే అతనికిలేదు.

ఇక రాజ్యలక్ష్మి తొలిచూలుబిడ్డ। ఆమె తర్వాత మరో అయిదుగురు పిల్లలున్నారు. తల్లి పక్షవాతంతో మంచం యెక్కితే తన పదకొండవఏటనే ఆమెవంట పనిలోనూ, యింటిపనిలోనూ రాటుతేలింది తన తర్వాత పుట్టిన అయిదుగుర్నీ క్రమశిక్షణలో పెంచింది కుటుంబ సామరస్యంకోసం పిల్లల్ని క్రమశిక్షణలో పెంచవలసిన సత్యం ఆమెకి అర్థమైనంతగా ఇంకెవరికి అర్థమవుతుంది? అందుకే ఉమ్మడికుటుంబాలరోజుల్లో ఆడపిల్లని కోడలిగా తెచ్చుకునేటప్పుడు, పదిమందిగల కుటుంబంలో పెరిగిందానికే విలువనిచ్చేవారు. ఒక్కర్తే పిల్ల అయినదాన్ని తెచ్చుకునేవారుకాదు. దానికి గారాం ఎక్కువగా జరుగుతుందనీ, కుటుంబసమిష్టికి వ్యతిరేకంగా ప్రవర్తించే ఒంటిపిల్లిరాకాసి అవుతుందనీ ఆనాటి పెద్దల అభిప్రాయం హరిబాబుతల్లి రాజ్యలక్ష్మమ్మను కోడలిగా తెచ్చుకోవటంలో ఇదే ఆశించింది. కనుకనే ఆమె ఎంత కోడరికంపెట్టినా రాజ్యలక్ష్మమ్మ నవ్వుతూ సహించింది. తన పిల్లల్ని చక్కదిద్దుకునే అధికారమే ఆమెకు లేదని హరిబాబు అంటే ఆమె విస్తుపోయింది తన బిడ్డల్ని తాను క్రమశిక్షణలో పెట్టుకోవటంలోకూడా క్రూరత్వమేనా ?

హరిబాబు రహస్యంగా మరో స్త్రీతో పెట్టుకున్న సంబంధం గురించి ఆమెకు తెలియకపోయినా, అతడి గిల్టీ కాన్షన్స్ ఇప్పుడు ఈమెపై ఈ అభియోగం తెచ్చింది.

"విడాకులు కావాలంటున్నారు; బాగానేవుంది మీ పిల్లల్ని నేను పాడుచేస్తు

న్నాననేకదా మీ అభియోగం. ఇవాళ పిల్లలతో నన్ను బైటకు పొమ్మంటే... మీ పిల్లలు బాగుపడతారా? వాళ్ళకి తండ్రి లేకుండా చేయటంకాదా?" అంది.

"అది నీ తప్పే. తండ్రిగా నా బాధ్యతల్ని నిర్వర్తించాలని నాకెప్పుడూ వుంది కాని, నువ్వే అందుకు అడ్డొస్తున్నావ్ పిచ్చెత్తిపోయినట్లు నువ్వు వాళ్ళని వేపుకుతింటూ ఉంటే, నేను చూసి సహించలేకపోతున్నాను. కనుక ఈవాళతో యీ సంగతి తేలిపోవాలి!" అన్నాడు హరిబాబు. తన సంగతి చూచాయగా ఆమెకు తెలియడంవల్లనే ఇలా పిల్లల్ని వేపుకుతింటోందేమోనని అతని అనుమానం.

"ఈ పిల్లల ముఖం చూసి కాకపోతే, క్షణంలో మీకు విడాకులు ఇచ్చేసేదాన్ని!" అంది రాజ్యలక్ష్మి ఆత్మగౌరవం

"మనిద్దరం కొట్లకుక్కల్లా దెబ్బలాడుకుంటూ వుంటే వాళ్ళు బాగుపడతారన్న నమ్మకం నాకు లేదు. వాళ్ళ శ్రేయస్సుకోరైనా మనం విడిపోవటం మంచిది!"

" పిల్లలకి తండ్రి అవసరం ఎంతైనా ఉంది. తల్లి లేకపోతే మమకారం లభించకపోవచ్చు, తండ్రిలేకపోతే భవిష్యత్తే లేదు, వాళ్ళకేకాదు. – మీకూ తండ్రి అవసరం ఉంది! " అంది రాజ్యలక్ష్మి. ఆమాటలు మరీ కటువుగా ,వినిపించాయి. హరిబాబుకి. అతని యింట్లో పెత్తనమంతా తల్లిదే! ఆడపెత్తనం స్థిరపడ్డచోట మగవాడికి అధికారం ఉండదు. తల్లి పెంపకంలో పెరిగిన పిల్లలకి లోకజ్ఞానం ఉండదు. ఆసంగతి రాజ్యలక్ష్మి ఎత్తిపొడిచి నట్లయింది.

" అయితే నన్ను పోనివ్వవన్నమాట! నీకేమీ ఆత్మగౌరవంలేదా? నేనింకో స్త్రీని ప్రేమిస్తున్నానని తెలిసికూడా నాతో కాపరం చేయాటానికి సిగ్గు లేదా? " అన్నాడు.

ఆమె నిర్ఘాంతపోయింది. అసలు కధ ఇదని ఆమెకేం తెలుసు?

" ఇంకెందుకు? అయితే నన్నింక ముట్టుకోకండి! ఆపాటి మర్యాద మీరు పాటిస్తేచాలు! "

" అందుకే విడాకులడుగుతున్నాను! "

ఆమె కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి. అయినా గాంభీర్యాన్ని పోగొట్టుకోలేదు. తన బేలతనాన్ని, నిస్సహాయతనీ పైకి వ్యక్తం చేసుకునేలా భోరుమని ఏడ్వాలని పించినా, ఎందుకో ఏడవలేకపోయింది. ఎవరితోచెప్పుకుని ఏడుస్తుంది? తనకింక

ఎవరున్నారు?

"నన్ను ఆలోచించుకోనివ్వండి. ఆలోచించుకోకుండా ఏనిర్ణయానికీ నేను రాలేను, అంతవరకూ నన్ను ఒంటరిగా విడిచిపెట్టండి!" ...ఈపరిస్థితుల్లో కొన్నాళ్లపాటు,మీరే ఈయిల్లువదలి దూరంగా ఉండటం మంచిది." దుఃఖాన్ని గొంతుకలోనే మింగి కఠినంగా చెప్పేసింది.

పుట్టింటి అసరా ఉన్న స్త్రీ అయితే, పెట్టే. బెడ్డింగూ తీసుకుని పిల్లలతోసహా కదలి వెళ్ళిపోను! ఆఆసరాలేని ఆధునిక స్త్రీభర్తనే బైటకు వెళ్ళిపొమ్మనక తప్పదు లోక విరుద్ధంగా ఈమె ప్రవర్తన కనిపించినా. అంతకన్న ఆమెకు గత్యంతరం లేదు, హరిబాబు ఆమెని ప్రేమించినప్పుడు, శారీరకంగాగాని, మానసికంగాగాని, ఆమె సాహచర్యాన్ని అతగాడు కాంక్షించనప్పుడు అతనితో ధాంపత్యంకన్నా వ్యభిచారంలేదు. ఆత్మ గౌరవంగల రాజ్యలక్ష్మి తన భర్తకే భారమైనప్పుడు, ఏనాడో తనను వదులుకున్న పుట్టింటివారికి తిరిగి మరింత భారం కావటానికి ఇష్టపడలేదు

"నన్ను బైటకు పొమ్మంటావా?" అని అతను గద్దించినప్పుడు ఆమె యిదే సమాధానం చెప్పింది. దానితో అతనింకమాట్లాడలేకపోయాడు. ఆమెనూ. పిల్లల్నీ పోషించవలసిన తన కర్తవ్యాన్ని, చట్టరీత్యాతనకుగల బాధ్యతను గుర్తించి పర్సు తీసి వందరూపాయల కాగితం ఆమె ముందువుంచి "నెలనెలా రెండొందలు పంపిస్తాను, నాబాధ్యతను నేను నెరవేర్చుకుంటాను. మనం మర్యాదగా విడిపోవటం మంచిదని నా అభిప్రాయం. నువ్వుకూడా అనవసరపు లావాదేవీల జోలికిపోక విడాకులకు అంగీకరిస్తావని ఆశిస్తున్నాను" అన్నాడు హరిబాబు.

హరిబాబు యింట్లోంచి వెళ్లిపోయాక కొన్ని వారాలపాటు రాజ్యలక్ష్మి ఒంటరితనాన్ని భరించలేకపోయింది. సాయంత్రం ఆరు గంటలకే పిల్లలకి అన్నాలు పెట్టి, గడియవేసుకుని దిగాలుగా మంచంపై పడుకునేది. రోజూ సాయంత్రం తండ్రికోసం ఎదురుచూస్తూ, ఆయన కనబడగానే పిల్లలుచేసే కోలాహల ఆమెకిప్పుడు వినబడటం లేదు. ఇంట్లో సిగరెట్ల వాసనేలేదు. ఆమె శరీరానికి ఇదివరకు లభించే వెచ్చని కౌగిలింతకు ఇప్పుడది మొహం వాచిపోయింది ఆమంచంలో వెల్తి అనుక్షణం కొట్టవచ్చినట్లు కనిపిస్తూనేవుంది ఎందుచేతనో తండ్రి ఈకొద్ది వారాలుగ కనబడకపోవటంతో తల్లడిల్లి పిల్లలు వేసే ప్రశ్నలకు సమాధానం చెప్పలేక కళ్లలో తిరిగే నీటిని కళ్లల్లోనే అణచుకుంటోంది

మూడు వారాలు గడిచాయి.

ఒకరోజున భర్త ఫోన్ చేసి, విడాకులివ్వటానికి సిద్ధమేనా అని అడిగాడు. అతని కంఠంలో ఏ విధమైన ప్రేమాభిమానాలూ కనబడలేదు.

అయినా ఆమె సమాధానంలో నిష్కర్షగానే చెప్పింది.

"చాలా ఆలోచించినమీదటనే ఈ నిర్ణయానికి వచ్చాను. నా మనస్సులోని అభిప్రాయం ఉన్నదున్నట్లు చెప్పనివ్వండి. ఇంకా మీరంటే నాకు అభిమానం పోలేదు. మిమ్మల్ని విడిచిపోలేను. మీరు నాకు కావాలి. ఎంత ఆలస్యమైనా ఫరవాలేదు. కొంతవరకూ నాలో తప్పు ఉందని నేను గ్రహించాను. మీరుకూడా మీలోనూ కొంత తప్పుందని గ్రహించేరోజు వస్తుంది. ఆ రో...."

హరిబాబుకు కోపం వచ్చింది అయినా సంభాళించుకుని; "నీకు పుణ్యముంటుంది. మళ్ళీ నన్నా నరకకూపంలోకి లాగకు! నాకు విడాకులే కావాలి! నువ్వు అవసరంలేదు. ఈ అమ్మాయిని నేను పెళ్ళి చేసుకోవాలనుకుంటున్నాను." అన్నాడు.

"ఆగండి! నాకుకూడా పెళ్ళి చేసుకోటానికి ఓ మగాడంటూ దొరకాలికదా! అంతవరకూ ఆగండి! అప్పుడు నా అభ్యంతరం ఉండదు!"

"ముగ్గురుపిల్లలతల్లివి, నిన్నెవడు పెళ్ళాడతాడు?"

"ముగ్గురు పిల్లల తండ్రిని పెళ్ళాడే స్త్రీ అంటూ ఉందికదా! ఇవాళకాకపోతే మరో నూరేళ్ళ కన్నా అలాంటి ఉత్తమపురుషుడు పుట్టకపోతాడా?"

"మరో వందఏళ్ళు పోతేగాని నిన్ను పెళ్ళాడనని ఈ అమ్మాయికి యెలా చెప్పను?"

"చెప్పలేకపోతే నేనేం చేయను? నన్ను పెళ్లాడేవాణ్ణి మీరే చప్పున వెతికి పెట్టండి! ఎవరూ దొరక్కపోతే మీరే నన్ను చేసుకోవచ్చుగా!... సెలవ్... మీ పిల్లలతో, మీ భార్యతో మళ్ళీ సవ్యంగా సంసారం చేసుకోవాలని మీకు యెప్పుడు బుద్ధిపుడితే అప్పుడే రండి!" అంటూ రాజ్యలక్ష్మి ఫోను కింద పెట్టేసింది.

హరిబాబు ప్రేమవ్యవహారం మరో మూడునెలలు విశృంఖలంగా సాగింది. ఆ తొలిరోజుల ఆకర్షణ చల్లారిపోగానే ఆ నూత్న దంపతుల్లో సంఘర్షణతలెత్తింది పెళ్ళి చేసుకోకుండా ఇలా ముండలా పడివుండటం తనకిష్టంలేదు. నలుగురూ తన గురించి అసహ్యంగా మాట్లాడుకుంటున్నారని మొరపెట్టింది. ఇంతలో ఎవరో మెడికల్ రిప్రజెంటేటివ్ ఆమెను పెళ్ళిచేసుకుంటానన్నాడు. ఆమె కాదనకుండా అంగీకరించింది.

హరిబాబు హోటల్‌లో ప్రవేశించాడు. ఒంటరితనం అతన్ని ఎదుర్కొంది. పిల్లల చిరునవ్వుముఖాలు అతని కళ్ళముందు తిరగటం ప్రారంభించాయి. అయినా భార్యమీద ఉక్రోషం ఇంకా పోలేదు.

మరో రెండువారాలు గడిచేసరికి రాజ్యలక్ష్మిలోకూడా తప్పు ఉన్నట్లు కనబడలేదు. స్వర్గంలాంటి యింటినీ యిల్లాలినీ, పిల్లల్ని విడిచిపెట్టి ఈ నరకంలో తలదాచుకోవటం ప్రారబ్ధకర్మ అనుకున్నాడు. రాత్రి నిద్రపట్టేదికాదు తనకు పెళ్ళయిన కొత్తరోజుల్లో తాను ఆమెతో అనుభవించిన ఆనందఘట్టాలు ఒక్కటొక్కటే జ్ఞాపకానికి రాసాగాయి.

అన్నేళ్ళు దాంపత్యం చేసిన తర్వాత తొలిరోజుల వ్యామోహం లేకపోయినా, ఏదోరకం సంతృప్తి, సుఖమూ అతనికి లభించాయి వాటిని గుర్తించకుండా మళ్ళీ మరో స్త్రీ వ్యామోహంలోపడి సమగ్రమైన తన జీవితంలో కొలప ఏర్పరచుకున్నాడు. ముఖ్యంగా పిల్లల్ని చూడాలనీ, వాళ్ళతో ఆడుకోవాలనీ మనస్సు బాధించింది. తనని తానే అసహ్యించుకోవటం ప్రారంభించాడు తన పిల్లల శిక్షణగురించి రాజ్యలక్ష్మితో తాను తెచ్చిన పేచీ అంతా నిరాధారమైందనీ, తాను మరో పిల్లతో కులకటంకోసమే ఏర్పరచుకొన్న వంచన అనీ అతనికి స్పష్టమయ్యాయి.

ఒకరోజు రాత్రి ఏడుగంటలకు ఇంటికివెళ్ళి, బెదురుతూనే తలుపుకొట్టాడు భార్య అడుగులచప్పుడు వింటున్నకొద్దీ అతని గుండెలు కొట్టుకున్నాయి. తలుపు తెరుచుకుంది. ఉభయులూ నిశ్చేటలయ్యారు "మళ్ళీ నీకోసం వచ్చాను. ఎందుకో నిన్నువిడిచి ఉండలేననిపించింది" అన్నాడు హరిబాబు

"నాన్న! నాన్న వచ్చారు!" అంటూ పిల్లలు పరిగెత్తుకొచ్చి చుట్టుముట్టివేశారు అందర్నీ ఎత్తుకుంటూ కళ్ళనీళ్ళు పెట్టుకున్నాడు.

"కాళ్ళు కడుక్కోండి వంటయిపోయింది!" అంటూ రాజ్యలక్ష్మి ఆహ్వానించింది.

ఈ విధంగా ఈ దంపతులిద్దరూ మళ్ళీ కలుసుకుని శాశ్వతమైన అనుబంధాన్ని ఏర్పరచుకున్నారు కొన్నిచోట్ల భార్యాభర్తల తగాయిదాలు ఇంత సున్నితంగా ఉండకపోవచ్చు, దెబ్బలు, ఏడుపులు, పెడబొబ్బలు— అత్యాచారాలు వంటివికూడా జరుగుతాయి. భర్త అసహ్యానికి పాల్పడినప్పటికీ భార్య అతన్నివిడిచి ఉండటానికి యిష్టపడకపోవటంవల్లనే పరిస్థితి అంత శృతిమించుతుంది.

అలా శృతిమించకూడదు తాత్కాలిక ఎడబాటుకు ఆదిలోనే ఇద్దరూ సిద్ధ

పడాలి. అప్పుడే వాళ్ళు తిరిగి చప్పున కలుసుకునే అవకాశాలేర్పడతాయి. ఏమైనా ఈ తగాయిదాల్లో పెద్దవాళ్ళు ప్రత్యక్షంగా కలుగజేసుకోగూడదు. అలాంటి అవకాశాన్ని దంపతులుకూడా కలిగించకూడదు.

ఈ కేసుల్లో భర్త పై స్త్రీతో సంబంధాలు పెట్టుకోవటం జరిగింది. ఇంకో కేసులో భార్యయే మరో పురుషుని వ్యామోహంలో పడటం జరుగుతుంది. అంత మాత్రాన పూర్తిగా తెగతెంపులు చేసుకోవలసిన అవసరంలేదు. ఆమెకు దూరంగా కొన్నాళ్ళు ఉండగలిగితే చాలు! అలాకాక— ఆడదిగనుక పశ్చాత్తాపపడి మళ్ళీ తిరిగి వచ్చేందుకు అవకాశం లేకుండా మన సంఘ మర్యాద తలుపుల్ని పూర్తిగా మూసి వేస్తుంది ఇదే అన్యాయం!

ఏది ఏమయినా పిల్లలు పుట్టాక ఏ దంపతులూ విడాకులకోసం ప్రయత్నించటం మంచిదికాదు. తాత్కాలిక వియోగాలు చిరకాల సంయోగానికి దారితీస్తాయి.

హరిబాబు ఇంటికి తిరిగి వచ్చినంతమాత్రాన రాజ్యలక్ష్మి మనసా అతనికి తనను అర్పించుకుందని అనుకోకండి! తన ప్రేమను హత్యచేసిన వ్యక్తిగానే ఆమె అసహ్యించుకుంది. తన భార్య తనను విడిచి పరపురుషుడితో కొన్నాళ్ళు గడిపి, తిరిగి పశ్చాత్తాపంతో తనవద్ద చేరినప్పటికీ ఆ స్త్రీని పురుషుడేవిధంగా అసహ్యించుకుంటాడో అదేవిధంగా తననికాదని మరో స్త్రీ సాంగత్యం పొందిన భర్తని కూడా భార్య అసహ్యించుకుంటుంది పురుషుడైతే ఆర్థిక స్వాతంత్రంగలవాడు గనుక ఆమెను జుట్టుపట్టుకు కొట్టి అవమానిస్తాడు. స్త్రీ ఆర్థికస్వాతంత్రంలేనిది గనుకనూ, సాంఘికంగా పతివ్రతననిపించుకోవాలని చూస్తుంది గనుకనూ, శరీరాన్ని భర్తకి అప్పగించి మనస్సులో అసహ్యాన్ని దాచుకుంటుంది. క్రమేణా ఆమెకు జడత్వమూ వచ్చేస్తుంది.

ఇదే పెద్ద సమస్య.

పిల్లల సమస్య పెదసమస్య కానేకాదు పిల్లలు పాడవకుండా చూసుకోవలసిందని హరిబాబుకీ మరీ మీరెక్కలచాటున పిల్లల్ని పెంచటానికి ప్రయత్నించవద్దని రాజ్యలక్ష్మికీ నచ్చజెబితే సరిపోతుంది

అయినా వారి సంసారంలో వెనుకటి హాయిరావటంలేదుగదా! రాజ్యలక్ష్మి గుండెల్లో తీరని అవమానమూ, దుఃఖమూ గూడుకట్టుకుని, అవ్యక్తమైన అసహ్యాన్ని ప్రకోపింప జేస్తూనే ఉన్నాయికదా!

రాజ్యలక్ష్మి తప్పుమాత్రం లేదా? పిల్లల భవిష్యత్తుపైగల ఆందోళనకొద్దీ ఆమె తన సంసార భవిష్యత్తును పోగొట్టుకోలేదా? భర్తని ఇదివరకటిలా ఆకర్షించటం మానీ, పిల్లల పేరుచెప్పి బాధించటంలేదా?

ఈ సత్యాన్ని ఆమెచే గుర్తింపజేయడంతోనే ఆమె తన తప్పునుకూడా అంగీకరించింది. అతనలా పాడవటానికి తనదే తప్పని ఆమె గ్రహించగానే ఆమె మనో వేదన చల్లారిపోయింది.

తప్పు చేయనివాళ్లు లోకంలోలేరు. చేసిన తప్పును తెలివిగా దిద్దుకోలేనివాళ్లే మూర్ఖులు.

ఇప్పుడు మళ్లీవాళ్ల సంసారం నవోత్సాహంతో నవోద్రేకంతో, నూత్న మాధుర్యాలను చవిచూస్తూంది!

ఈ దంపతులు మా కార్యాలయానికి రావటంవల్లనే వారి వైఖరిలో ఈమార్పు వచ్చింది. ముఖ్యంగా కొన్నాళ్ళు విడిపోయి తిరిగి కలుసుకున్నవాళ్ళు సైకియాట్రిస్టును సంప్రదించటం చాలా అవసరమని గుర్తించండి.

పిల్లలు కలిగిన తర్వాత ఏ దంపతులూ విడాకులు పుచ్చుకోవటం ఉభయులకూ శ్రేయస్కరంకాదు. చట్టరీత్యా వాళ్ళు శాశ్వతంగా విడిపోయిన తర్వాత మళ్ళీ కలుసుకోవటం సాధ్యమూకాదు. పర్యవసానంగా పిల్లల భవిష్యత్తుకూడా శాశ్వతంగా నాశనమైపోతుంది. అలాంటి పరిస్థితులే వస్తే తాత్కాలికంగా వేర్పడటానికి ప్రయత్నించటం మంచిది. అలాంటి సమయాల్లో ఆమె పుట్టింటివారుగాని, అతను పుట్టింటివారుగాని, వాళ్లను చేరదీయకూడదు. వాళ్ల సమస్యలతో తమ బుర్రల్ని కరాబు చేసుకోకుండా, ఎత్తి దబ్బిచ్చి, వాళ్లని విడిగా ఒంటరిగా ఉండనివ్వాలి. అప్పుడు వాళ్ల కాపురం తప్పకుండా బాగుపడుతుంది. అలా కాక ఎవరితరపు పుట్టింటివాళ్ళు కలగజేసుకున్నా ఇక ఆకాపురానికి తిలోదకాలే అని వేరే చెప్ప నవసరం లేదు.

## 2

భార్యాభర్తలమధ్య సంఘర్షణకలిగినంత మాత్రాన కోర్టువరకూ పోకూడదు. కోర్టుకెళ్ళిన వాళ్లూ కాటికివెళ్లినవాళ్లూ తిరిగిరారని సామెత. నూటికీ తొంబయి తొమ్మిది దాంపత్యాలు రోగిష్టి వౌతాయి, వాటికిరువైపులనుండీ బుద్ధిమంతులు

సహాయంచేస్తే తప్పకుండా బాగుపడతాయి. ఇక ఏపరిస్థితులలోనూ ఇరుపక్షాలూ తిరిగి కలుసుకోవటానికి వీలులేనంత తీవ్రంగా చెడిన కాపురాలు చచ్చిన వాటితో సమానమే.

అప్పుడైనా పిల్లలున్నవాళ్ళకి విడాకుల్ని అనుమతించకూడదు. తాత్కాలిక వియోగాన్ని అనుమతిస్తేచాలు! అయితే తాత్కాలిక ఎడబాటు కల్పించినంత మాత్రాన భార్యాభర్తలిద్దరూ పశ్చాత్తాపంతో ఒకరికోసం ఒకరు పరితపించి పోతారని అనుకోవద్దు. దానివల్ల తాత్కాలిక యుద్ధవిరమణ ఒప్పందం జరిగినట్లే. యుద్ధరంగంనుంచి ఇరుపక్షాలను వెనక్కి నడిపి, ఉభయులూ కొంత స్థిమితంగా మంచిచెడ్డలు ఆలోచించుకొనేలా చేసినట్లవుతుంది.

కాట్లకుక్కల్లా తగాయిదాలాడుకుంటూ వున్నప్పుడే ఎక్కువ కాలక్షేపం అయ్యేవాళ్ళకి ఒంటరితనం ప్రాణసంకటమవుతుంది. తోచక నానా అవస్థా పడతారు మళ్ళీ సాధ్యమైనంత తొందరగా— కనీసం తగాయిదాకోసం అయినా, చప్పున కలుసుకోవాలని చూస్తారు. ఉభయులకూ స్వాతంత్ర్యకాంక్ష ఎక్కువగా ఉంటుంది. వాళ్ళ స్వాతంత్ర్యం ఏదో పోతోందనే అనుకుంటారు అయినా ఒకరికోసం ఒకరు కాకపోయినా పిల్లలకోసమైనా వాళ్ళు లొంగిపోతున్నట్లు చెప్పుకుంటున్నారంటే ఆ తగాయిదాలు ఎందుకు జరుగుతున్నట్లు! ఎవరినుంచి ఎవరికి ఎలాంటి స్వాతంత్ర్యం కావాలని?

నిజంగా స్వాతంత్ర్యంకోసమే అయితే మరో పదిసార్లు పెళ్లాడినా ఇంతకన్న అధ్వాన్నపుపరిస్థితులు తెచ్చుకుంటారేగాని, ఏమాత్రం బాగుచేసుకోలేరు. వివాహజీవితంలో ఎవరికీ స్వాతంత్ర్యం ఉండదు. ఉండకూడదు.

దంపతులు తాము కోరినట్లు ఒకరికొకరు శాశ్వతంగా దూరం అయ్యారే అనుకోండి. అప్పుడేరకం ఒంటరితనం అనుభవించాలో, ఏ రకం బాధలు పడాలో తాత్కాలిక వియోగాన్ని అనుభవించినప్పుడే వాళ్ళకు అర్థమవుతుంది. అందుకే లీగల్ సెపరేషన్ అంటూ కోర్టులు ప్రకటిస్తున్నాయి. కలిసి ఉన్నప్పుడు ఆ దంపతులిద్దరూ కొట్టుకోవటం, తిట్టుకోవటం జరుగుతూ ఉన్నట్లయితే ఈ లీగల్ సెపరేషన్ ఆ గాయాలు మానటానికీ, ఆ కోపతాపాలు చల్లారటానికీ సహకరిస్తుంది ఎటొచ్చీ బంధువులు ఆజ్యం పోయకూడదు. ఆర్థికయిబ్బందులుకూడా చవిచూస్తారు

ఈ రకం సంఘర్షణలు ఆ దంపతుల వ్యక్తిత్వాలు దెబ్బతిన్నప్పుడే చెలరేగుతాయి. కనుక ఉభయుల్నీ ఈ తాత్కాలిక వియోగకాలంలో సైకియాట్రిస్టును

సంప్రదించేలా చేయాలి. అప్పుడుగాని వారి మనస్సులు శాశ్వతంకావు అలా కాకుండా కేవలం లీగల్ సెపరేషన్‌తో కోర్టులు సంతృప్తి పడితేమాత్రం అనతికాలం లోనే విడాకుల డిక్రీలనుకూడా యివ్వక తప్పదు. మనుష్యుల మనస్తత్వంమారందే వారి సమస్యలు తొలగిపోతాయా?

పెళ్ళయిన మూడేళ్ళకి ఒక కోర్టుగుమస్తా నర్సు ఉద్యోగంచేస్తున్న భార్యపై అకస్మాత్తుగా దండెత్తాడు: "నీకింకా యిద్దరు సంపాదించుకుంటున్న అన్నలున్నారు వాళ్ళదగ్గరికిపోయి మీ అమ్మ ఉండకూడదా? పెళ్ళయినప్పట్నుంచీ ఒక్కరోజు కూడా మనయిల్లు మనదికాకుండా పోయిందే!" అంటాడు గుమస్తా.

"నీ సొమ్మేం పోయింది. నేనుకూడా సంపాదించిపోస్తున్నానుగదా! మా అమ్మ నాకు భారమా?" అంటుంది నర్సు.

"మా అమ్మను నేను తీసుకొచ్చానా?" అంటాడు గుమస్తా

"మీ అమ్మకేందొచ్చిందాయి. మీ నాన్న యింకా బాగానే ఉన్నాడు. యెలా తీసుకొస్తావ్!" అంటుంది నర్సు.

"మీ అమ్మకేంతెగులు! ఇద్దరు కొడుకులూ రెండుచేతులాసంపాదిస్తున్నారు వాళ్ళదగిర కొన్నాళ్ళయినా పడి ఉండకూడదా?" అంటాడు గుమస్తా.

"మా అమ్మకి నేనంటే ప్రాణం. అందుకే ఇక్కడ ఉంటుంది కోడళ్ళతో పడదు" అంటుంది నర్సు

"అల్లుడితో పడుతుందా ఏమిటి? మాటాడితే నువ్వు అమ్మపక్కలోకిపోయి పడుకుంటావ్. అమ్మఉంటే నీకు మొగుడుకూడా అఖర్లేదు!" అంటాడు గుమస్తా. గుమస్తా జీతంకన్నా నర్సు జీతం ఎక్కువ,

"కట్టిపెట్టండి! మా అమ్మనుగురించి ఊరికే ఆడిపోసుకుంటారేం? ఇష్టమైతే ఉండండి, లేకుంటే పొండి!" అంటుంది నర్సు.

"సరే అయితే. నీకు అమ్మకావాలో, మొగుడుకావాలోనిర్ణయించుకో!.... నేను కావలసివస్తే నువ్వే వద్దువుగాని..."

గుమస్తా వెళ్ళిపోయాడు యెక్కడో కాపురం ఉన్నాడు.

"ఏడవకమ్మా! ఆ దిక్కుమాలినవాడు పోతేపోయాడు! నీకేం లోపం! కుటుంబగౌరవంకూడా లేదువాడికి! ఎవడిక్కావాలివాడు? విడిచిపెట్టెయ్! నిక్షేపంలా నువ్వు సంపాదించుకుంటున్నావు. మహారాజులాంటివాణ్ని మరొకణ్ని చూసి పెళ్ళి చేసుకో" అంటుంది తల్లి. "ఎందుకొచ్చింది వెధవకాపురం మొగుడు లేకపోతే

అనిపోతుందావేం? కావలిస్తే ఆపాటి మగాడే దొరకడా?" అంటుంది పైగా.

ఒక్కొక్కవారం గడుస్తున్నకొద్దీ ఆ నర్సు. జీవితం మరింత దుర్భరం కాసాగింది. తల్లిఒళ్ళో పడుకుని భోరున ఏడ్చేది. చిన్నప్పుడు గారంగా బుజ్జగించినవిధంగానే తల్లి ఓదార్పుమాటలు చెప్పేది,

ఇలా ఉండగా ఒకసారి ఆమె స్నేహితురాలు కలుగజేసుకుని గట్టిగాచివాట్లు వేసింది.

"ఏమిటే, పిచ్చిదానా! నీకు ఉన్నకొద్దీ మరీ మతిపోతోంది. నీ జీవితాన్నిలా ఎందుకు పాడుచేసుకుంటావ్? నీ భర్త చెప్పిందే రైటని ఇప్పటికైనా అర్థంకాలేదా? అతనిమీద మీ అమ్మకు వీసమెత్తుకూడా అభిమానంలేదు. ఇంకా ఇంతకాలం ఓపిక పట్టినందుకు మంచివాడే అనుకో! ఇంకా నిన్నుతన పవిటకొంగుకిందదాచుకోవాలని మీ అమ్మ చూస్తోంది అన్నిటికీ అమ్మే అంటే ఏ మగాడు సహిస్తాడే?"

"నన్నేం చేయమంటావ్ సరోజా! ఇవాళ అమ్మ ఎక్కడికి పోతుంది?"

"అమ్మను ఎక్కడోఅక్కడ ఉండమను. ఏ ఊళ్లో ఉంటే ఏం? అందరు తల్లులూ కూతుళ్ళ కాపురాలలోకి ప్రవేశిస్తున్నారా ఏం? చూడాలని ఉంటే అప్పుడప్పుడు నువ్వేపోయి చూసివస్తూఉండు. నీకు భర్తా, సంసారమూ, పిల్లలూ కావాలంటే నీ యింట్లో నీ భర్తే రాజులా ఉండాలి"

ఆమె అన్నలుకూడా సరోజ చెప్పినట్లే చెప్పారు. ముగ్గురూ కలిసి చిన్న యిల్లు కొనిచ్చి అమ్మకు వేరే కాపురం పెట్టారు. మనసులో బాధపడినా. పైకి మాత్రం సంతోషంగానే ఉన్నట్లు నటించింది.

ఆ తర్వాతనే ఆ గుమస్తా ఆ యింటికి రావటం, భార్యాభర్తలిద్దరూ కన్నీళ్ళతో పశ్చాత్తాపాన్ని ప్రకటించటం జరిగాయి ఏ నిర్ణయమైనా ఇకనుంచి తామిద్దరూ కలిసి చేసుకోవాలనీ, ఇక అమ్మతో మాత్రం సంప్రదించననీ నర్సు హామీ యిచ్చింది. ఎప్పుడుపడితే అప్పుడు, అమ్మని చూడాలని అనిపించినప్పుడల్లా వెళ్ళమని భర్త అనుజ్ఞ యిచ్చాడు. తన భార్య మనస్తత్వం ఇంకా పరిపక్వం కాలేదనీ. ఆమెలో పసితనం పోవటానికి ఇంకా కాలంపడుతుందనీ ఆమెభర్త గ్రహించాడు. ఈ కొద్దికాలవియోగంలోనూ తన భార్య లోపాలను సహించగల శక్తిని పెంచుకుని, ఆ దాంపత్యంలోని లాభాలను అనుభవించటం నేర్చుకున్నాడు. తాత్కాలిక వియోగాలను రకరకాలుగా పొందటం జరుగుతుంది. యింట్లో పెద్ద యుద్ధం అయిపోయాక అ దంపతుల్లో ఒకరు యిల్లువిడిచిపెట్టి వెళ్ళిపోతారు. లేదా, మరీ చిరా

కులు పెరిగిపోయిన పరిస్థితిలో ఉభయులూ కూర్చుని సావధానంగా మాట్లాడు కుంటూ కొంతకాలం దూరంగా తిరిగిరావటానికి నిర్ణయించుకుంటారు.

కోపంవచ్చి కోర్టుకెక్కటంకన్నా వీటిల్లో ఏ ఒకటైనా మంచిదే. మళ్ళీ మన స్సును సంబాళించుకునే అవకాశం ఉంటుంది. ఇలా వేర్పాటయిన సమయంలో ఎదురినేరాలగురించి ఆలోచించటం మానేసి, ఇందులో తమ నేరం ఎంతవరకూ ఉందా అని ఆలోచించటం ప్రారంభించగానే ఇక ఏమాత్రం వియోగానికి అవస రంఉండదు. అప్పుడు ఒకరికొకరు దగ్గరపడటానికి అహంకారం అడ్డురాకూడదు.

అప్పటికే పరిస్థితి చెయ్యిజారిపోయిందనిగాని, ఇక మళ్ళీ వాళ్ళిద్దరూ కలు సుకుంటే నలుగురూ నవ్వుతారనిగాని భావించకూడదు. అహంకారాన్ని విడిచి పెట్టాలి. కోర్టుకేసు సగం నడుస్తున్నదశలోకూడా ఈ రకం హృదయ పరివర్తన రాకుండాపోదు. కాని, ఆ దశలో బంధువులంగీకరించరు. కనుక కోర్టువారే దంపతు లిద్దరికీ ఏకాంతంగా మాట్లాడుకునే అవకాశం ఇస్తూ ఉంటారు. అప్పుడే చాలా మంది దంపతులు తిరిగి కలుసుకోవటం జరుగుతుంది.

కనీసం, అలా కలుసుకోలేనివాళ్ళకోసమైనా సైకియాట్రిస్టు సహాయాన్ని కోర్టులు ఆదేశించినట్లయితే నూటికి తొంభయితొమ్మిదికేసులు విడాకులు పొంద కుంటానే ఆగిపోతాయి.

---


## మీరు చదివారా?

దాంపత్యజీవితంలో భార్యాభర్తలిద్దరికీ కామసామర్థ్యం లభించాలంటే, సరియైన కామశిల్పాన్ని భర్త అనుసరించాలి. దీనివల్ల శీఘ్రస్కలనాన్ని జయించి ఒకేఒక్క రతితో సంపూర్ణ సంతృప్తిని భార్యకందించవచ్చు. యీ గ్రంథాన్ని చదివి బాగుపడ్డ కాపురాలు వేలకొద్దీ ఉన్నాయి. సుమారు 1,00,000 ప్రతులకు పైబడిఅమ్మిన గ్రంథం తిరిగి అచ్చయింది చదవండి.

# కామశిల్పం

రచన: రాంషా & శిరీష వెల: 1-50

అభిసారిక ఏజెంట్లవద్ద దొరకును